నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | జనవరి 21, 2025 | www.navatelangana.com
1

మున్సిపల్ సమావేశంలో 27 ఎజెండా అంశాలు ఆమోదం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మున్సిపల్ సమావేశం సోమవారం చైర్ పర్సన్ తూము పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 20 ఎజెండా అంశాలతో పాటు అదనంగా మరో 7 ఎజెండా అంశాలను చర్చించారు. సభ్యుల ఆమోదంతో సమావేశంలో మొత్తం 27 ఎజెండా అంశాలను ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్



తప్పిపోయిన బాలుడు.. క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు

- మాటలు రాని బాబు తప్పిపోయి వచ్చినట్టు పోలీసుల వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాటలురాని ఓ బాలుడు తప్పిపోయి ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతుండటంతో గుర్తించి స్టేషన్‌కు తీసుకొచ్చినట్టు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ తిరుపతి తెలిపారు. కాగా ఈ విషయాన్ని వాట్సప్ గ్రూప్‌లలో పోస్టు చేయడంతో బాలుడి తల్లిదండ్రులు స్టేషన్‌కు వచ్చి బాబును తీసుకెళ్లారు. అహ్మద్‌పురా కాలనీకి చెందిన అహ్మద్‌ఖాన్ కొడుకు సూఫియాన్(11)గా గుర్తించినట్టు తెలిపారు. వారి తల్లిదండ్రులకు బాబును అప్పగించారు.

ఉద్యానవనంలో భారీ అగ్ని ప్రమాదం

- మాల్‌తుమ్మెదలో అకస్మాత్తుగా సంభవించిన మంటలు
- కొన్నిరోజులుగా ఆలనా పాలనా కరువు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్‌తుమ్మెద శివారులో గల ఉద్యానవనక్షేత్రంలో సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. ఉద్యానవ క్షేత్రంలో ఆలనపాలన కరువైంది. ఈ నేపథ్యంలో మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లారెడ్డి సిబ్బందితో ఉద్యానవన క్షేత్రానికి చేరుకొని ఎల్లారెడ్డి ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఉద్యానవన క్షేత్రానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

63 ఎకరాలలో ఉద్యానవ క్షేత్రం

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్‌తుమ్మెద శివారులో గల ఉద్యానవన క్షేత్రం 63 ఎకరాలలో ఏర్పాటు చేశారు. ఇందులో జామ, మామిడి ,ఉసిరి ,సరియు ,ఆపిల్ బేరి మొక్కలను నాటి పండ్ల మొక్కల ఉత్పత్తిని చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ ఉన్న ఆర్టికల్చర్ ఉద్యోగి బదిలీ కావడంతో ఉద్యానవన క్షేత్రంపై నీలి నీడలు అలుముకున్నాయి. సంబంధిత అధికారి అందుబాటులో లేకపోవడంతో సరైన సమయానికి సిబ్బంది లేకపోవడంతో ఆలన పాలన కరువైంది. ఈ నేపథ్యంలో ప్రమాదం సంభవించింది. ఎంత మేర నష్టం వాటిల్లిల్లో అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తున్నాం

- దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



శంకర్‌భవన్ స్కూల్లో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

అయ్యప్పమాలలో ఉన్న విద్యార్థిని అవమానించారని అకారణంగా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం శంకర్ భవన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ప్రధానోపాధ్యాయులు రాములకు మద్దతుగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపైన దాడులను ఖండిస్తున్నామని ఇటువంటి వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం చాలని, అప్పుడే ఉపాధ్యాయులకు భద్రత ఉంటుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మల్లేశం ఉపాధ్యాయులు గోపి రాములు, శైలేష్, రాజయ్య, గంగా కిషన్ గంగాధర్, శ్రీహరి దామోదర్, మోహన్ రాజేంద్రప్రసాద్, లింబయ్య, శ్రీనివాస్ రాజు శాంతాబాయి పాల్గొన్నారు.

అర్హులను గుర్తించేనా..?

పథకాల అమలుకు నేటి నుంచి గ్రామ, వార్డు సభలు

- లబ్దిదారుల లిస్టుపై అనేక సందేహాలు
- తమ పేర్లు రాలేవని ప్రజల్లో ఆందోళన
- పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా ఏ విధంగా లిస్టు తయారు చేస్తున్నారని తలెత్తుతున్న ప్రశ్నలు
- పాలకుల మాటలకు, అధికారుల చేతలకు పొంతన లేదనే ఆరోపణలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు (రేషన్‌కార్డు), ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. అయితే వీటి అమలు కోసం గ్రామ సభలకు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. నేటి(మంగళవారం) నుంచి గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపల్, కార్పొరేషన్‌లలో వార్డు సభలు నిర్వహించనున్నారు. వీటిల్లోనే అర్హులను గుర్తించనున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. కాగా సభలపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని పథకాల అమలుకు రేషన్‌కార్డు ప్రమాణీకంగా మారిన నేపథ్యంలో.. కొత్త రేషన్ కార్డుల కోసం లబ్దిదారులు ఎదురుచూస్తున్నారు. వీటితో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలు ఇందిర గాంధీ రైతు ఆత్మీయ భరోసాపై గంపెడాశలు పెట్టుకున్నారు. కాగా ఈ సభలను 21వ తేదీ నుంచి 24 వరకు నిర్వహించనున్నారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 530 గ్రామపంచాయతీలు కాగా, మున్సిపాల్టీల్లో 146 వార్డుల్లో నేటి నుంచి గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. కాగా మండలాల వారీగా గ్రామాలను 113 క్లస్టర్‌లుగా విభజించి అంతేస్థాయిలో టీమ్‌లను ఏర్పాటు చేసి గ్రామసభలను నిర్వహించనున్నారు. మున్సిపాల్టీల్లో 146 వార్డులకు గాను 20 క్లస్టర్‌లుగా విభజించి 20 టీమ్‌లను ఏర్పాటు చేస్తూ గ్రామాల, వార్డుల వారీగా నిర్వహించాల్సిన సభల తేదీలను, వేదికలను ఖరారు చేస్తూ జిల్లా అధికారం యంత్రాంగం షెడ్యూల్‌ను ఇది వరకే రూపొందించింది. రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన ముసాయిదా జాబితా లను ఆయా సభల్లో వివరించి ఆమోదం తీసుకోనున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. కాగా ఇది వరకు చేపట్టిన సర్వేల్లోని లిస్టుల్లో చాలా మంది లబ్దిదారుల పేర్లు రాలేనట్టు సమాచారం. రేషన్‌కార్డు కోసం చాలా మంది లబ్దిదారులు అటు ప్రజాపాలన సమయంలో దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఇటు కుల గణన సర్వేలో సైతం రేషన్‌కార్డు లేదని వెల్లడించారు. కానీ తీరా సర్వే చేపట్టగా.. ఎక్కువ సంఖ్యలో లబ్దిదారుల పేర్లు రాలేవు. సిబ్బందికి అడిగితే.. పై నుంచి ఇదే లిస్టు వచ్చిందని, దాని ప్రకారం సర్వే చేస్తున్నట్టు చెప్తున్నారు. సిబ్బంది సైతం ఇదే విషయమై తమ ఉన్నతాధికారులకు వివరించగా.. వారికి మరోసారి దరఖాస్తు చేసుకోమని చెప్తున్నట్టు సమాచారం. ఇది వరకు చేసుకున్న దరఖాస్తులను బుట్టదాఖలు చేసి మరోసారి దరఖాస్తు తీసుకోవాలని చెప్పుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పాలకులు, అధికారులు.. రేషన్ కార్డుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని చెబుతున్నా. ఇది వరకు చేసుకున్న వాటికి దిక్కులేకుండా పోయిందని, మళ్లీమళ్లీ ఎన్నిసార్లు దరఖాస్తులు స్వీకరిస్తారని మండిపడుతున్నారు. నేటి నుంచి జరగనున్న



రేషన్‌కార్డుకు 7065, ఇందిరమ్మ ఇండ్లకు 67 వేల దరఖాస్తులు

నిజామాబాద్ నగరంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నగరంలో వార్డు సభలను మంగళవారం నుంచి నిర్వహిస్తున్నామని నిజామాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు దాదాపు సర్వే పూర్తయినట్లు తెలిపారు. సర్వే అనంతరం 60 డివిజన్ల పరిధిలో ఈ నెల 21 మంగళవారం నుంచి 24 వరకు కార్పొరేషన్లోని 60 వార్డుల్లో సభలు జరగనున్నాయి. నూతన రేషన్ కార్డులు కోసం 7065 అప్లికేషన్స్ వచ్చాయి. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం సుమారు 67,000 దరఖాస్తులు వచ్చాయి. దీని కోసం అధికారులు 8 బృందాలను ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగా మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆదేశాలతో సూచించిన సూచనల విధంగా ముందుకు సాగుతున్నామన్నారు. 60 డివిజన్లో గల ప్రజలు అన్ని విధాల సంబంధిత శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఏదైనా సమస్య ఇబ్బంది ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయంలో వచ్చి సంప్రదించాలని సూచించారు.

రాజకీయ శిక్షణా తరగతులు వాయిదా

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం




మాట్లాడుతున్న పెద్దివెంకట్‌రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 20, 21, 22 తేదీలలో జరగాల్సిన రాజకీయ సామాజిక అవగాహన శిక్షణా తరగతులు అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దివెంకట్ రాములు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నాగుల గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాగా సమావేశంలో సంఘం నిర్మాణం, ప్రజాసమస్యలపై చర్చించామని తెలిపారు. అదే విధంగా వాయిదా పడ్డ క్లాస్‌లను ఫిబ్రవరి 15, 16, 17వ తేదీల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మార్పును సంఘం నాయకులు, కార్యకర్తలు, క్లాసులకు హాజరయ్యే ప్రతినిథులు, శ్రేయోభిలాషులు గుర్తించి క్లాసుల జయప్రదానికి తోడ్పడగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, గోశం లక్ష్మి, సాయిలు, శ్రీను, నర్ర శంకర్, అశోక్, కె సూరి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా భావించి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మండలంలోని వడ్లం గ్రామంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత పది సంవత్సరాలు పాలించిన గత పాలకులు గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. అభివృద్ధి చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ప్రజల మేలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని గ్రహించి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోకి అధికారంలోకి తెచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో వైపు అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. వడ్లం గ్రామంలో ఐదు లక్షల వ్యయంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి శామప్ప పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ల ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి



వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మహాసభల వాల్ పోస్టర్లను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే చంద్రశేఖర్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి కేంద్రంగా నాలుగు రోజులపాటు జరగనున్నాయని వాటిని విజయ వంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి రాఘవులు హాజరవుతారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆ మహాసభల్లో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేసి పోరాటాల రూపొందిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వాటిపై చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామని కావున మహాసభల విజయవంతం కోసం కామారెడ్డి జిల్లా ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయకులు ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారుల వివరాలు గ్రామసభల్లో వెల్లడించాలి

- అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచన
- పలు గ్రామాల్లో ఆకస్మికంగా తనిఖీలు

నవతెలంగాణ-వర్ని(చందూర్)/కామారెడ్డి



సర్వే పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న నిజామాబాద్ కలెక్టర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారి వివరాలు గ్రామసభల్లో వెల్లడించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిం చాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా, లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసా యేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండటాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్‌ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. చందూర్ మండలంలో రైతు భరోసా సర్వే లో లే అవుట్ భూములను చూశారు. రిజిస్టర్ లో నమోదు చేసినారా అని తహసీల్దార్ శాంతను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ పథకాలు నిరంతర పక్రియ అని వాటిని అర్హులైన వారికి అందించాలని చూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఆర్ఐ భాస్కర్ పంచాయతీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

సభలపై విస్తృత ప్రచారం చేయాలి

కామారెడ్డి : నేటి (మంగళవారం) నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు), ఇందిరమ్మ ఇండ్ల జాబితాలపై జరిగే గ్రామ, వార్డు సభలకు సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల ఆమోదం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 535 గ్రామసభలు, 80 మున్సిపల్ వార్డు సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన ముసాయిదా జాబితాలను ఆయా సభల్లో వివరించి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. పథకాలకు సంబంధించిన అంశాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే కాలేజీలు నడపలేం

- కలెక్టర్‌తో మొరపెట్టుకున్న ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చెయ్యకపోతే కాలేజీల నిర్వహణ తమతో కాదని కళాశాలల యాజమాన్యాలు మొరపెట్టుకున్నాయి. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిన తమకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చెయ్యకుండా జాప్యం చెయ్యడం న్యాయం కాదని అన్నారు. గత సంవత్సర కాలం నుండి సిబ్బంది జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలేజీ భవనాల అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, సూర్యప్రకాష్, నరాల సుధాకర్, శ్రీనివాస్, అరుణ్, రమణ, నవీన్, రవి పటేల్, షేక్ రషీద్, గంగాధర్ రాజేందర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నా..

- కలెక్టర్‌కు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి లేఖ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ.లక్ష చెక్కుతోపాటు పాటు తులం బంగారం కూడా ఇస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటుతున్న ఇప్పటికి తులం బంగారం ఇవ్వక మాట తప్పినందుకు నిరసనగా తాను ఈ దఫా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు రాష్ట్ర మాజీ, మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని ప్రభుత్వ వైఖరికి నిరసనగా బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఆయన సోమవారం లేఖ రాశారు. ఈ దఫా వచ్చిన చెక్కులను ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామంలోనే నేరుగా లబ్ధిదారులకు అందజేయాలని లేఖలో సూచించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే తులం బంగారం పథకాన్ని మొదలు పెట్టాలన్నారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుండి ఈరోజు వరకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరికీ తులం బంగారం ఇవ్వాలని లేఖలో డిమాండ్ చేశారు.

ప్రజలకు సమాధానం చెప్పలేకనే తప్పుకుంటున్న ప్రశాంత్‌రెడ్డి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి విమర్శ

నవతెలంగాణ-కంఠేశ్వర్

'ప్రజాప్రతినిధిగా ఎన్నికైన ప్రశాంత్‌రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా ప్రభుత్వంపైనే నిందలు వేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న చివరి రెండు సంవత్సరాలలో పెండింగ్‌లో ఉంచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుంటే వాటిని పంచే కార్యక్రమంలో వేల్పూర్, భీమ్గల్, ముప్కాల్, కమ్మరపల్లి ప్రాంతాలలో ప్రశాంత్ రెడ్డిని ప్రజలు ప్రశ్నించినందుకే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని బహిష్కరిస్తున్న అని చెప్పి ప్రశాంత్ రెడ్డి పక్కకు తప్పుకున్నట్టు' జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవేళ ప్రశాంత్‌రెడ్డి తులం బంగారం ఇవ్వడం లేదని చెక్కుల పంపిణీ బహిష్కరిస్తే గడిచిన సంవత్సర కాలంగా ఎందుకు చెక్కులు పంపిణీ చేశారో చెప్పాల్సిన బాధ్యత ప్రశాంత్‌రెడ్డిపైన ఉందని పేర్కొన్నారు. గ్రామాలలో మహిళలు ప్రశాంత్‌రెడ్డిని నిలదీసి గతంలో మీరు అధికారంలో ఉన్న రెండు సంవత్సరాలలో ఎందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయలేదు అని ప్రశ్నించడంతో వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియని ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపి పక్కకు తప్పుకుంటున్నట్టు విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి వచ్చినా రాకున్నా ప్రజలకు మంజూరైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల సమయం ముగియకముందే అధికారులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు.

మైనర్లు వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-కంఠేశ్వర్



పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు

మైనర్లు ద్విచక్ర వాహనాలను నడప కూడదని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జాతీయ భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా నగరం లోని శివాజీనగర్‌లో గల రామకృష్ణ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ.. మైనర్లు బైకులు, కార్‌లు డ్రైవ్ చేయొద్దని సూచించారు. హెల్మెట్ లేకుండా లైసెన్సులు సరైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు రాహుల్, ఐరాడ్ జిల్లా మేనేజర్, వర్షా నిహాంత్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంటురోగాలపై అవగాహన



నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ, ఎన్జీఓ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా అంటురోగాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ మల్లికార్జున్, సరిత మాట్లాడుతూ... యుక్తవయస్సులో ఉన్న బాలబాలికలకు ఎలాంటి వ్యాధులు వస్తాయో వివరించి, వాటి పట్ల అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ 2

నిజామాబాద్

మంగళవారం | జనవరి 21, 2025 | www.navatelangana.com

నేడు ఉచిత కాలేయ పరీక్ష శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అండ్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉచిత కాలేయ ఫైబ్రో స్క్రీనింగ్ టెస్ట్ క్యాంపును నామ్‌దేవ్‌వాడ నందు నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు కే.రామ్మోహన్రావు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ జయని నెఫ్రూ, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు డాక్టర్ రాహుల్ సామల, డాక్టర్ కౌశిక్ పొద్దుటూరి పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ మదన్మోహన్, జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ, ప్రసాద్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రాధా కిషన్ పూర్ణచంద్ర రావు, సిర్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కును అందజేస్తున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపతిరెడ్డి అందజేసినట్టు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్ సోమవారం తెలిపారు. కలిగోట్ గ్రామానికి చెందిన ఏడుగురికి, బ్రాహ్మణపల్లి గ్రామస్తులకు, వివేక్ నగర్ తాండకు చెందిన కవితకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, నాయకులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసినట్టు యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ సోమవారం తెలిపారు.

లక్కోరాలో డ్రైనేజీ పనులకు భూమిపూజ



భూమిపూజ చేసిన సింగిల్ విండో వైస్ చైర్మన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని లక్కోరా గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టనున్న డ్రైనేజీ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. 15వ ఆర్థిక సంఘం రూ.3 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ డ్రైనేజీ పనులకు వేల్పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ బైరి శ్రీధర్ భూమి పూజ చేశారు. మురికి కాలువ నిర్మాణం పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇర్మ గంగామణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, చిన్న హన్మాండ్లు, బట్టు లక్ష్మణ్, చేపూర్ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు చాదల శ్రీనివాస్, ఆడవల ఆత్మరాం, ముత్యాల ప్రవీణ్ కుమార్, మోహన్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

వివా ఆధ్వర్యంలో క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పివిఆర్ భవన్ యందు సోమవారం (వివా) విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ భర్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ.. వివా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొడపల్లి రాజారాం, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, నటరాజ్, రవీందర్, వెంకటరమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డుల ప్రదానం



ఉత్తమ సేవలందించిన వారిని సన్మానించిన పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఒకేషనల్ ఎక్స్ లెన్సీ అవార్డులను ప్రధానం చేశారు. నిజామాబాదు నగరంలోని ఒక హెూటల్ లో ఆదివారం రాత్రి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.. నిజామాబాద్ పాలిటెక్నిక్ మైదానంలో పచ్చదనం పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న రిటైర్డ్ మిలిటరీమెన్ అశోక్, ఆవులు, పక్షులకు నీరు ఆహారాన్ని అందజేస్తున్న పాత్రికేయుడు సిరిగాద ప్రసాద్, అంధుల కోసం ప్రత్యేకంగా కళ్లద్దాలు తయారు చేసిన ఆదిలాబాదుకు చెందిన రవికిరణ్ లకు రోటరీ క్లబ్ గవర్నర్ గట్టు జ్ఞానప్రకాష్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞానప్రకాష్, డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్,రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షులు పద్మ శ్రీనివాస్ కార్యదర్శి గౌరీశంకర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలను సాధించాలి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి
- హరిచరన్ జూనియర్ కళాశాల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మంచి ఫలితాలను సాధించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమల పుడి రవికుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని హరిచరన్ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యార్థులకు విద్య బోధన, పరిసరాలను పర్యవేక్షించారు. అధ్యాపకుల విద్యా బోధనను తరగతి గదులలో స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి, ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ.. ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు వార్షిక పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కళాశాలలో సైన్స్ ప్రయోగశాలలు నిర్వహణ పై సమీక్షించారు. పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థుల రెండవ లాంగ్వేజ్, మీడియం, సంతకం, ఫోటోల సవరణ కోసం మరో అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఐ(ఎం) నాయకులు

సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

సిపిఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరుగుతున్నాయని తెలిపారు. 25న బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి రాఘవులు, ప్రకాష్ కారత్, తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల పనిని సమీక్ష చేసి రాబోయే మూడు సంవత్సరాలకు ఉద్యమ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోనున్నట్టు తెలిపారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజలపై భారాలు వేస్తూ, పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ బిజెపి ప్రభుత్వం దేశ సంపద దోశ పెడుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య, టీ భూమన్న, కుల్దీప్ శర్మ, ఓంకార్, సాజిద్ ఖాన్, కలీం తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రతా (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి శకటాలను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. వీటితోపాటు గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రాధాన్యతను చాటేలా శకటాలను ప్రదర్శించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకుగాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 22లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వ్యాసెక్టమీ(ఎన్ఎస్వి) క్యాంపును విజయవంతం చేయండి

- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమేష్



రికార్డులను పరిశీలిస్తున్న జిలా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమేష్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

23న మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్న వ్యాసెక్టమీ(ఎన్ఎస్వి) క్యాంపును విజయవంతం చేయాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమేష్ కోరారు. సోమవారం ఆయన మండలంలోని చౌట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. 23వ మోర్తాడ్‌లో జరిగే మగవారికి శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి ఎన్ఎస్వి లబ్ధిదారుల వివరాలను ఆయన పరిశీలించారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో వ్యాసెక్టమీ(ఎన్ఎస్వి) క్యాంపు గురించి దండోరా వేయించాలని సిబ్బందికి సూచించారు. లబ్ధిదారులను గుర్తించి శిబిరానికి తీసుకొని రావాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ స్పందన, ఆరోగ్య విస్తీర్ణ అధికారి సత్యనారాయణ, ఆర్మూర్ మలేరియా నియంత్రణ అధికారి సాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షలపై ప్రభుత్వ నిర్బంధం సరికాదు

- పౌరహక్కుల సంఘం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు రిలేనిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం తీవ్ర నిర్బంధం అమలు చేస్తుందని పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధానికి వ్యతిరేకంగా దీక్ష ప్రారంభానికి వెళ్తున్న ప్రో లక్ష్మణ్ గడ్డం, ప్రొ.హరగోపాల్‌ని వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గుట్టవిధ్వంసంతో మైలారం గ్రామ ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదని తెలిపారు. మైనింగ్‌కి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలులేదని చట్టాలు చెబుతున్నప్పటికీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, ఎంఎల్ఏ వంశీకృష్ణ కలిసి అక్రమానికి పాల్పడుతున్నారని పేర్కొన్నార. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

పద్మశాలి ప్రభుత్వ వర్కింగ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చౌటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు రుద్ర గణపతి, ప్రధాన కార్యదర్శి క్యాతం జగన్మోహన్, కోశాధికారి కూరపాటి వెంకటి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, చౌటి భోజదాసు, వరప్రసాద్ హరిశంకర్, శ్రావణ్, సభ్యులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-మోర్తాడ్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగుడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, అశోక్, దీపిక, రవీందర్, రవి, శకుంతల, ఇంద్ర, అనిత, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

23న కుని వైద్య శిబిరం

నవతెలంగాణ-మోర్తాడ్

ఈనెల 23న స్థానిక ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ వైద్య పరీక్షలు చేయనున్నట్టు స్థానిక వైద్యాధికారి సునీత తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల అనుసారం ఈనెల 23న పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని, ఆపరేషన్ చేయించుకునేవారు ముందు ఏఎన్ఎంల ద్వారా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి, భీమ్‌గల్, ఏర్గట్ల, వేల్పూర్ మండలాలకు చెందిన పురుషులకు శస్త్ర చికిత్సలు చేయనున్నట్టు తెలిపారు.

చిందు కళాకారిణి పులింటి గోదావరికి సత్కారం



చిందు కళాకారిణిని సన్మానించిన పలువురు

నవతెలంగాణ-నవీపేట్

ఆర్యాని సకల కళ వేదిక ఆధ్వర్యంలో చిందు కళాకారిని పులింటి గోదావరి జాతీయ పురస్కారం అందుకోవడంతో స్థానిక బిజెపి నాయకులు ఆమెను శాలువతో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురాతన కళలు అంతరిస్తున్న సందర్భంలో చిందు యాక్షగాన కళా రంగంలో విశేష సేవలు అందిస్తున్న చిందు యక్షగాన కళా రత్న జాతీయ పురస్కారాన్ని పొందడం నవీపేట్ గ్రామస్తులకు ఎంతో గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా అధ్యక్షులు బండారి రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ మైస రాద, డైరెక్టర్లు గణేష్, రాము, బాలగంగాధర్, శక్తి కేంద్ర ఇన్చార్జులు గోపాల్, ప్రవీణ్, రమేష్, వీరేందర్, గంగాధర్, నర్సింహులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రిలీజ్ చేసిన రోజునే చెక్కులు అందజేయాలి

నవతెలంగాణ-బాల్కొండ

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వం రిలీజ్ చేసిన రోజునే బాల్కొండ మండల పరిధిలోని లబ్ధిదారులకు అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ సోమవారం తహశీల్దార్ శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గం లో పలు మండలాల్లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వర కొన్ని నెలల క్రితమే రిలీజ్ చేయడం జరిగిందని, కానీ బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి చెక్కుల పంపిణీ జరగకుండా చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తరుణంలో ప్రజలపై రాజకీయాలు ఆపి తెలంగాణ సంక్షేమంలో భాగస్వామ్యం కావాలని, పేద మధ్యతరగతి ప్రజలపై రాజకీయాలు మంచివి కావని ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

యూనివర్సిటీ డైరీని ఆవిష్కరించిన వీసీ



డైరీని ఆవిష్కరించిన వీసీ, తదితరులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లో సోమవారం వైస్ ఛాన్సలర్ చాంబర్లో తెలంగాణ వర్సిటీ డైరీని వైస్ -ఛాన్సలర్ టి యాదగిరి రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ డైరీలో యూనివర్సిటీ కి సంబంధించిన ముఖ్యమైన సమాచారం, విద్యా కార్యక్రమాలు, ఇతర ఉపయోగకరమైన వివరాలు ఉన్నాయన్నారు. ఇది కేవలం ఒక డైరీ మాత్రమే కాదని, ఇది మన సమిష్టి కృషిని , మన ప్రగతిని, మన నిరంతర శ్రమను ప్రతిఫలించే ప్రతీక అన్నారు. ఈ క్యాలెండర్ సంవత్సరంలో టీచింగ్ నాన్ టీచింగ్ సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యూనివర్సిటీని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని తెలియజేశారు. ఈ డైరీని అద్భుతంగా రూపొందించడంలో విశేష కృషి చేసిన పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి ని అభినందించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్ , కంట్రోలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ, యూజీసీ కోఆర్డినేటర్ , డీన్లు ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడిలో వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మఒడి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎర్రపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిని హాజీమామ్ సోమవారం తెలిపారు. 22 మంది గర్భిణులకు బిపి, షుగర్, థైరాయిడ్, బ్లడ్ ప్రెషర్, రక్త పరీక్షలతో పాటు తదితర పరీక్షలు జరిపి వారికి అవసరమైన మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాసీం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | జనవరి 21, 2025 | www.navatelangana.com

మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-రెంజల్

2025-26 విద్యా సంవత్సరానికి గానూ మైనారిటీ గురుకులాల్లో చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల హర్సియా నాజాం కోరారు. ఇందులో మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించినన్నట్టు ఆమె తెలిపారు. తమ గురుకులంలో ఐదవ తరగతి ప్రవేశాలతో పాటు ఇంటర్ జనరల్ ఒకేషనల్ దరఖాస్తులు స్వీకరించినట్టు పేర్కొన్నారు. ఆరు, ఏడు, ఎనిమిదవ తరగతిలో మిగిలిపోయిన మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని సూచించారు. ఈ నెల 18 నుంచి 28 వరకు స్థానిక తెలంగాణ మైనారిటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఆన్‌లైన్‌లో స్థానిక ప్రిన్సిపాల్‌ను సంప్రదిస్తే వివరాలను తెలియజేస్తుందని పేర్కొన్నారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

• తహసీల్దార్ రహీముద్దీన్

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మంగళవారం నుంచి నిర్వహించే గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రహీముద్దీన్ సోమవారం తెలిపారు. 21న తాడ్వాయి, దేమీకలాన్, ఎర్రపాడ్, నందివాడ, ఎండ్రియాల్, చిట్యాల, బ్రాహ్మణపల్లి, కాళోజివాడి, కృష్ణజివాడి గ్రామాల్లో కాగా 22న సోమారం, బ్రహ్మాజీవాడి, దేవాయిపల్లి, కన్కల్, పల్లెగడ్డ తండాలో, 23న సంతాయిపేట్, కరడపల్లి, 24న సంగోజువాడి, చందాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ రైతు భరోసా వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. సభలకు గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

జానకంపేట్ గ్రామపంచాయతీకి 'స్వర్గరథం' అందజేత



గ్రామపంచాయతీకి స్వర్గరథం అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ సహకార సంఘం అధ్యక్షులు మిద్దె నరేందర్ అమ్మానాన్న గురమ్మ మిద్దె లింగన్న జ్ఞాపకార్థం మేరకు సహకార సంఘం అధ్యక్షులు మిద్దె నరేందర్ కుమారుడు మిద్దె సందీప్ స్వర్గ రథం తమ సొంత డబ్బులతో తయారు చేయించి జానకంపేట గ్రామ పంచాయతీకి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌దాస్, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్టు గాంధారి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేటీఎస్, ఆదర్శ తదితర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వచ్చే ఏడాది 10వ తరగతి పాసైన విద్యార్థులందరూ కలిసి ఇంటర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్లో ఆన్లైన్ అడ్మిషన్లు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తలు తీసుకుంటూ అడ్మిషన్లు పొందాలని, మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వెంట జూనియర్ కళాశాల లెక్చరర్లు ఎస్.లక్ష్మణ్, జట్టి విజయకుమార్, కే రమేష్, కే వెంకటస్వామి, గణేష్ తదితరులున్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో తాడ్వాయి జట్టుకు ప్రథమ స్థానం



నవతెలంగాణ-తాడ్వాయి

జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో తాడ్వాయి కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ సయ్యద్ హుస్సేన్ సోమవారం తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి ఏబీవీపీ ఆధ్వర్యంలో సరస్వ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచారని, అత్యంత క్రీడా నైపుణ్యం కనపరిచిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏజీఎంసి సంతోష్, శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గాంధారి గ్రామసభ

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలో 21-01-2025 ప్రజాపాలన గ్రామ సభ ఉన్నందున గ్రామ ప్రజలు అందరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి రావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభ ఎజెండాలో నాలుగు పథకాలకు సంబంధించిన అంశాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీపైన నాలుగు అంశాలకు సంబంధించి లిస్ట్‌లో పేర్లు రాని వారు ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని గత సంవత్సరం ఫిబ్రవరి-2024 ప్రజాపాలనలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు గ్రామపంచాయతీలో ఉన్నాయని, అప్పుడు దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

పేద ప్రజల వారధి నవతెలంగాణ

క్యాలెండర్ ఆవిష్కరణలో రెవెన్యూ అధికారి భిక్షపతి



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రెవెన్యూ అధికారి, తదితరులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-నిజాంసాగర్

పేద ప్రజల వారధి నవతెలంగాణ అని నిజాంసాగర్ రెవెన్యూ అధికారి బిక్షపతి అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండలంలోని అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బ్రిటీష్ ప్రభుత్వం మొదలుకొని నేటి వరకు పేదల గొంతుక అయి పేద ప్రజల వారధిగా నవతెలంగాణ పనిచేస్తుందని తెలిపారు. అన్ని దశల్లోనూ ఈ పత్రిక ప్రజల పక్షాన నిలబడుతుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నవతెలంగాణ పత్రిక నిలుస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలపై నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించడంలో నవతెలంగాణ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, మండల పంచాయతీ అధికారి అనిత, మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమలత, పంచాయతీ రాజ్ ఏఈ సాయితేజ్, అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి, నిజాంసాగర్ నవతెలంగాణ మండల రిపోర్టర్ నవీన్, తదితరులు ఆవిష్కరించారు.

నవతెలంగాణ బడుగులకు ఆయుధం : ఎస్ఐ

బడుగు బలహీన వర్గాల వారికి నవతెలంగాణ దినపత్రిక ఒక ఆయుధం లాంటిదని ఎస్సై శివకుమార్ అన్నారు. తన కార్యాలయంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాశక్తి దినపత్రిక నుంచి నేటి నవతెలంగాణ దినపత్రిక వరకు సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ దిట్ట అన్నారు. రోజురోజుకీ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ఈ నూతన సంవత్సరంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్లతో మోసపోతే వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

మహాత్మా.. మన్నించు..



• నెల పూర్తయినా.. గాంధీ విగ్రహాన్ని పట్టించుకోని వైనం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం మూలనపడ్డా.. పట్టించుకునే వారు కరువయ్యారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న జాతీయ రహదారి ఏర్పాటు పనుల్లో భాగంగా మహాత్మాగాంధీ విగ్రహాన్ని చౌరస్తా నుంచి తొలగించి ఓ భవనం గోడ పక్కన నిలబెట్టారు. గత నెల రోజుల నుంచి గాంధీ విగ్రహం అక్కడే ఉంది. గోడ పక్కన వదిలేయడంతో గాంధీ విగ్రహానికి కళ్ళజోడు మాయమైంది. ఇంకొన్ని రోజులు అక్కడే ఉంటే విగ్రహం పూర్తి శిథిలావస్థకు చేరుకొని కుప్పకూలే ప్రమాదముంది. నెల రోజులుగా విగ్రహం అక్కడే ఉన్నా ఎవరూ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి పనులు పూర్తయ్యే వరకు గాంధీజీ విగ్రహాన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణకు తరలిస్తే బాగుంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

• కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగరాజ్ గౌడ్



నవతెలంగాణ-కామారెడ్డి (బీబీపేట్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారని కాంగ్రెస్ జిల్లా నాయకులు అంకన్నగారి నాగరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం బిబిపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి ఆరు గ్యారంటీల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని అర్హులకు అందజేసేందుకు అధికారులు క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధే లక్ష్యంగా ప్రజాపాలనే ధ్యేయంగా.. ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేండ్లుగా రేషన్ కార్డులు జారీ చేయక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీనిచ్చిన విధంగా ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి ప్రక్రియ మొదలు పెట్టడంతో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మొదటి జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురికావొద్దని, మళ్ళీ గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగ నుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథ కాల ఫలాలను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలి పారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి బిబిపేట మండలం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

నేడు గ్రామపంచాయతీలో గ్రామసభ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు కోసం లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్టు, ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించి దరఖాస్తు స్వీకరించనున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన వారు గ్రామసభకు హాజరై దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడికి నిరసనగా.. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల

కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

• ఎమ్మార్పీఎస్



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో పోచమ్మ ఆలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 25న కామారెడ్డికి మందకృష్ణ మాదిగ రానున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుంటల్ల యాదయ్య, నాయకులు కంతి పద్మారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి, మండల అధ్యక్షులు తొండ సాయిలు, ఆత్మకూరు బాబురావు, దాసరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలి

నవతెలంగాణ-రెంజల్

ఈనెల 23న నిజామాబాద్ నగరంలో జరిగే సంయుక్త సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని భారతరత్న అవార్డు గ్రహీత మల్ల సాయిలు కోరారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రానున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహిస్తున్న లక్ష డబ్బులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ, మాదిగ ఉప కులాలు ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్కరు డప్పులను సంకన వేసుకొని హైదరాబాద్‌కు తరలి రావాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకూ ప్రతిఒక్కరూ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు ఆశావర్కర్ల పాదయాత్ర

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో ఆశావర్కర్‌లు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 10గంటలకు జరిగే పాదయాత్రలో పాల్గొనేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ కార్యదర్శి రేష్మా మాట్లాడుతూ.. కార్యకర్తలందరూ సకాలంలో హాజరుకావాలన్నారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో అంగీకారం తెలిపేందుకు పాదయాత్ర చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నస్నేసాబ్, స్రవంతి, పుష్పలత, నాగమణి, కళావతి, లింగమని, లత, అనిత, రుక్మిణి, పోశవ్వ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-తాడ్వాయి

తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదు రాలేదని తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి రెండు గంటల వరకు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో సయ్యద్ సాదిల్ అలీ, ఎంపీఓ సవితారెడ్డి, విద్యాశాఖ అధికారి రామస్వామి, వ్యవసాయ శాఖ అధికారి నర్సింలు, ఐసిడిఎస్, వైద్యశాఖ, ట్రాన్స్‌కో తదితర శాఖల అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

తెలంగాణ టింబర్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి

సామిల్ టింబర్ డిపో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ టింబర్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను జిల్లా అటవీ శాఖ అధికారి బి.నికిత ఐఎఫ్ఎస్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి శివరామకృష్ణ, రేంజ్ ఆఫీసర్ వడ్ల రమేష్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సామిల్ టింబర్ డిపో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోతరాజు వెంకటేష్ పెరిక, కోశాధికారి ఎండి వాజిద్, ఉపాధ్యక్షులు సిరికొండ సుదర్శన్, సభ్యులు ఆజంఖాన్, చంద్రం, మోహన్‌రెడ్డి, అక్షయ్, స్వామి, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని స్కూల్‌లో చేర్పించిన సిఆర్పిలు



విద్యార్థినిని స్కూల్‌లో చేరిపించిన సిఆర్పిలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మెల్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో 7వ తరగతి పూర్తిచేసి ఇంటి వద్ద ఉంటున్న లకావత్ సంధ్య సిఆర్పిలు రాజయ్య కృష్ణస్వామి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతిలో సోమవారం చేర్పించినట్టు తెలిపారు. బడి బయట విద్యార్థుల సర్వే సందర్భంగా విద్యార్థిని గుర్తించి పాఠశాలలో చేర్పించినట్టు వారు తెలిపారు.

సజావుగా వేలం పాట పూర్తి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన బహిరంగ వేలం పాటను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. కొబ్బరికాయలు, నవధాన్యాలు విక్రయించుకోవ డానికి జానకంపేట్ గ్రామానికి చెందిన రుక్మాయి గంగాధర్ రూ.43,500 ఇతర పూజ సామగ్రి దక్కించుకున్నారు. లడ్డు, పులిహోరను పిట్ల వినయ్ కుమార్ రూ.40వేలు, సైకిల్ స్టాండ్‌ను బోయిడి ఉపేంద్ర రూ.7,100 దక్కించుకున్నారు. శ్రీరామ్ రవీందర్, సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆసది సుమన్, జూనియర్ అసిస్టెంట్ సహాయ కమిషనర్ సుంచనుకోట రాధాకృష్ణ గౌడ్, తాళ్లపల్లి విజయకుమార్‌గౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ రఘు, గ్రామ యువకులు వేలంపాటలో పాల్గొన్నారు.

ఖేలో భారత్ క్రీడోత్సవాలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మండల విద్యాధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 'ఖేలో భారత్' క్రీడోత్సవాలు జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో మండల విద్యాధికారి ఎల్లయ్య సోమవారం ప్రారంభించారు. మండల విద్యాధికారి ఎల్లయ్య జిల్లా ప్రముఖ్ బి.యన్.గిరి మాట్లాడుతూ.. ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వారిలో శారీరక దృఢత్వాన్ని ఏర్పరుస్తాయని, తద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. జ్ఞానం శీలం ఏకత ఆధారంగా వివేకానంద చూపిన మార్గంలో ఎబివిపి పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ స్వామిరెడ్డి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ప్రత్యూష, మానస, అల్తాఫ్, వందన, సంజన, అర్చన, శివ, శశి, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 24 వరకు ప్రజా పాలన గ్రామసభలు

నవతెలంగాణ-మద్నూర్

ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి, మండలాల పరిధిలోగల 21 నుంచి 24 వరకు ప్రజాపాలన గ్రామసభలు జరుగుతాయని మండల అభివృద్ధి అధికారి రాణి, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 26 నుంచి నాలుగు రకాల పథకాలు ప్రజలకు అమలు చేసేందుకు ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేసేందుకు ఈ గ్రామసభల ద్వారా ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. తేదీల వారీగా గ్రామపంచాయతీల పరిధిలో జరిగే గ్రామసభల్లో ప్రజలు పాల్గొనాలని అధికారులు పేర్కొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లో బడి బయట పిల్లలను గుర్తించినట్టు విద్యాశాఖ అధికారి రామస్వామి సోమవారం తెలిపారు. మండల కాంప్లెక్స్ పరిధిలోని దేవాయిపల్లి, సంగోజీవాడి, చిట్యాల, సోమరం, చందాపూర్, సంతాయిపేట్ గ్రామాల్లో ఇంటి వద్ద ఉన్న 14 ఏండ్లలోపు నలుగురు, 19 లోపు ఆరుగురు విద్యార్థులను గుర్తించినట్టు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య అవశ్యకతపై అవగాహన కల్పించి బడుల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 30 వరకు గ్రామాల్లో పర్యవేక్షణ చేపట్టి మండలంలో బడి బయటి పిల్లలు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు నర్సింలు, రాజేందర్, తదితరులున్నారు.

కబ్జా నుంచి స్మశాన వాటికను కాపాడండి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామానికి సంబంధించిన మాదిగల శ్మశాన వాటికను ఇరుపక్క పొలాల వారు కబ్జా చేస్తున్నారని మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేసినట్టు ఆత్మకూరు బాబురావు తెలిపారు. కబ్జా నుంచి తమ శ్మశాన వాటికను కాపాడాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇసాక్, గోపాల్, రాములు, బాలరాజ్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-ఎడపల్లి

మోస్రా మండల కేంద్రంలోని గల చింతకుంట గ్రామంలో ఉన్న చింతకుంట స్వచ్ఛంద సేవా సమితి ఉచిత అనాథ వృద్ధాశ్రమంలో అమ్మకు జ్ఞాపకార్థంగా అన్నదానం సోమవారం నిర్వహించారు. గన్నవరం నుంచి గోద సాయిలు, గోద సాయిబాబా కుటుంబ సమేతంగా వచ్చి మాతృమూర్తి పోశవ్వ మొదటి వర్ధంతి కావడంతో వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

గ్రామసభను విజయవంతం చేయాలి

• గ్రామ పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు గ్రామసభను నిర్వహిస్తున్నట్టు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి సోమవారం తెలిపారు. ప్రభుత్వం 26 నుంచి 4 పథకాలకు సంబంధించిన అంశాలను అమలు చేస్తుందని తెలిపారు. మండల టీం అధికారులు గ్రామసభకు రానున్నట్టు పేర్కొన్నారు. గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని గ్రామ సభను విజయవంతం చేయాలని యువకులను, గ్రామస్తులను కోరారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాధ కిషన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని బషీరాబాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల రాధ కిషన్ అవార్డు పొందారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ రఘూత్తం రెడ్డి, మేయర్ నీతు కిరణ్, వ్యవసాయ కమిటీ సభ్యులు గడుగు గంగాధర్, జిల్లా విద్యాధికారి అశోక్ తదితరుల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ఆయన్ను పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్, మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్ర శేఖర్, అంజాద్, తదితరులు అభినందించారు.

ఆనాటి జ్ఞాపకాలు ఎంతో మధురం

నవతెలంగాణ-ముప్కాల్



ముప్కాల్ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల'కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 1987-88 పదోతరగతి బ్యాచ్ ఆదివారం స్థానిక పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

2లక్షల50వేల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షరీఫ్ గత కొంత కాలంగా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతూ...హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరి వైద్యం చేయించుకున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డిని సంప్రదించగా..ముఖ్యమంత్రి సహయనిధి నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసీ సోమవారం అందించారు. ఈ సందర్భంగా భాధితుడి కుటుంబ సభ్యులు సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించాలి

- బిజెపి శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



మహేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్నజిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ సంవిధాన్ గౌరవ దివస్ వర్క్ షాప్ బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కి ముఖ్యఅతిథిగా బిజెపి శాసనసభ పక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు ఈనెల 11 నుండి 25 వరకు "సంవిధాన్ గౌరవ్ అభియాన్" దేశవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని అన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థాల అభివృద్ధితో పాటు పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించారని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు గానీ, అభివృద్ధి కార్యక్రమాలకు ఎప్పుడు డాక్టర్ అంబేద్కర్ పేరును పెట్టలేదని తెలిపారు. కేవలం గాంధీ పరివార్ పేర్లు మాత్రమే పెట్టుకున్నారని, 26న ప్రతి బూత్‌లో భారత రాజ్యాంగంలోని ప్రవేశిక, ఆదేశిక సూత్రాలను చదివి, వినిపించాలన్నారు. కార్యక్రమంలో పోతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, స్రవంతి రెడ్డి, నక్క రాజేశ్వర్, జిల్లా పదాధికారులు అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

బీసీ మహిళల సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తాం

- బీసీ మహిళ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి అరుణ జ్యోతి

నవతెలంగాణ-ఆర్మూర్



అరణజ్యోతిని సన్మానిస్తున్న పలువురు

బిసి మహిళల సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తానని, గ్రామీణ స్థాయిలో ఉన్న మహిళలను ప్రోత్సహించేందుకు బిసి జాతీయ సంక్షేమ సంఘం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్టు బీసీ మహిళ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి అరుణ జ్యోతి అన్నారు. ఇటీవల ధర్మారంలో మహిళ చైతన్య సదస్సు నిర్వహించి, అవగాహన కల్పించినట్టు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 50 సంవత్సరాలుగా బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని, నేడు బిసి మహిళలు రాబోయే మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికలలో తమ సత్తా చాటాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు వీణ రాణి, డివిజన్ అధ్యక్షురాలు పుష్పాల గీత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి పథకాలు అందేవిధంగా చుడాలి

- ఎంపిడిఓ శ్రీనివాస్ గౌడ్, అనంత రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న అధికారి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి నిర్వహిస్తున్న కొత్త రేషన్ కార్డు దరఖాస్తు దారుల నుండి అర్హులను పక్కగా గుర్తించి వారికి అందేలా పంచాయతీ కార్యదర్శులు, అధికారులు చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గౌడ్, అనంతరావు, తహసీల్దార్ ప్రభాకర్ వెంకటరావు సూచించారు. ప్రజా పాలనలో భాగంగా సోమవారం డిచ్ పల్లి, ఇందల్ వాయి మండల పరిషత్ కార్యాలయాల్లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతోప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేసి సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి, భూమిలేని నిరుపేద కూలి కుటుంబాలకు చెందిన ఉపాధి హామీ కార్డు కలిగి 23-24లో కనీసం 20 రోజుల పని దినాలు చేసిన వారిని పకడ్బందీగా గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. రైతు భరోసాకు అర్హులైన రైతులకు ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందే విధంగా చూడాలన్నారు. ఇప్పటివరకు సర్వే చేసిన జాబితాలను కంప్యూటర్‌లో ఎంట్రీ పూర్తి చేసేలా చూడాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజ్ కాంత్ రావు, శ్రీధర్, నిట్టు కిషన్ రావు,కవిత భారత్, అశోక్, నరేష్, బాలకృష్ణ, జయశ్రీ, యశ్వంత్, నాగేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

శాసనసభాపక్షానేతకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

భారత రాజ్యాంగ సంవిధాన్ గౌరవ దివస్ వర్క్‌షాప్ బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నట్టు మండల అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్ తెలిపారు. అనంతరం మహేశ్వర్ రెడ్డిని మండల అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో మహేశ్వర్‌రెడ్డిని సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో పాట్కూరి తిరుపతిరెడ్డి, క్యాతం రాజారెడ్డి, జక్కం కార్తీక్, వెన్నెల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుంటే

పోరాటాలను ఉధృతం చేస్తాం

- నేడు ఆశా వర్కర్ల సమస్యలపై పాదయాత్ర
- ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. సోమవారం బోధన్, జక్రాన్ పల్లి, వర్ని, ఇంద్ర పూర్, అర్సపల్లి, మాలపల్లి, గౌతమ్ నగర్, చంద్రశేఖర్ కాలనీ, వినాయక నగర్, ముదక్ పల్లి, అర్బన్ పిహెచ్‌సిలలో మెడికల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల సమస్యల పైన మంగళవారం బోర్గం బ్రిడ్జి నుండి పులాంగ్ చౌరస్తా మీదుగా ధర్నా చౌక్ వరకు పాదయాత్ర కొనసాగుతుందని ముగింపు ధర్నాచౌక్‌లో ఉంటుందని తెలిపారు. పాదయాత్రలో జిల్లాలోని ఆశ వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారన్నారు. సమ్మె సందర్భంగా (09-10- 2023న) హైదరాబాద్ కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు చేసిన ధర్నా సందర్భంగా హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని తెలిపారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న ఆరోగ్య శాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా చర్చల సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తుందని, ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రను చేపడుతున్నట్టు తెలిపారు. ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రేవతి, బాలమణి, లలిత, మానస, రేణుక, శోభ, రేణుక, రేఖ, రాజ కళ, సాహిర, స్వప్న, శోభ, రేణుక, రాధ, గంగామణి, లలిత, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

అర్హుల ఎంపిక కోసం ప్రత్యేక గ్రామసభలు

నవతెలంగాణ-బాల్కొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను అమలులో భాగంగా బాల్కొండ మండలం పరిధిలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామసభలు ఈనెల 21న శ్రీరాంపూర్, చిట్టాపూర్, వన్నెల్ బి, బోదేపల్లి, 22న కిసాన్ నగర్, బస్సాపూర్, ఇత్వార్ పేట్, జలాల్ పూర్, 23 న నాగపూర్, బాల్కొండ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ గ్రామ సభలో వివిధ పథకాల అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

గ్రామసభల్లో ప్రజలు పాల్గొనాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని ఆయా గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి నిర్వహించే గ్రామసభల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొనాలని ఎమ్మార్వో శ్రీలత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ వైష్ణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్, బట్టాపూర్ గ్రామపంచాయితీల్లో, 22న గుమ్మిర్యాల్, తడపాకల్, నాగేంద్ర నగర్ గ్రామ పంచాయితీల్లో, 23 న దోంచంద, తొర్తి గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు ఉంటాయని పేర్కొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, హెడ్మాస్టర్లు

డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని విద్యా వనంల కేంద్రంలో తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ డైరీని విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. మండల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, సర్దార్, మోహినుద్దీన్, వేణుగోపాలరావు, రఘునందన్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ భూమి పట్టాపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-మెండోర



తహసీల్దార్ కార్యాలయం ముట్టడించిన గ్రామస్తులు

విడిసి కొనుగోలు చేసిన భూమి అక్రమ పట్టా చేసుకొన్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని సోన్ పేట్ గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మెండోర తహసిల్దార్ కార్యాలయాన్ని సోన్ పెట్ గ్రామస్తులు ముట్టడించారు. గ్రామ భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని 329 సర్వే నంబర్ లో ఒక ఎకరం భూమిని పట్టేండ్ల వద్ద గ్రామం మీదికి కొనుగోలు చేశామన్నారు. ఈ భూమిని ఏ వ్యక్తిపై కూడా పట్టా చేయించకుండా పటేళ్ల పేరు మీదనే ఊరు మీదికి ఉంచామని తెలిపారు. అదే గ్రామానికి చెందిన అన్నెబోయి ప్రభాకర్ అనే వ్యక్తి పటేండ్లను మిస్ గైడ్ చేసి 328 సర్వే నంబర్ లో గల భూమి నీ కొనుగోలు చేయగా పటేళ్లకు భూమి అర్థం కాకపోవడం అదే భూమి ఇదే అని చెప్పి పటేండ్లతో సంతకం చేయించుకొని 329 సర్వే నంబర్‌లో గల ఊరు మీద భూమిని ఆయన పేరుమీద పట్టా చేయించుకున్నాడని అన్నారు. ఇట్టి విషయం గామస్తులు , విడిసి సభ్యులు తెలుసుకొని ఆర్మూర్ లోని సర్వేయర్ దగ్గర టిపాన్ కట్టి సర్వే చేయించగా మొత్తం భూమి నాలుగెకరాల 18 గుంటలు రాగా, ఇందులో ప్రభాకర్ కు ఒక్క ఎకరం నాలుగు గుంటలు, పెద్దోళ్ల ఊళ్లే లింగవ్వకు రెండు ఎకరాల 18 గుంటలు, ఊరు మీదికి (విడిసికి) 34 గుంటలు వచ్చిందన్నారు. కానీ ప్రభాకర్ అనే వ్యక్తి మూడు ఎకరాల భూమిని ఆయన పేరు మీద పట్టా చేయించుకున్నాడని, కాగా ఊరు మీది భూమి ఒక ఎకరం వీడిసి వారు ఎవరు పేరుమీద చేసి ఇవ్వమంటే వారి పేరు మీద చేసి ఇస్తానని స్థానిక ఎస్సై సమక్షంలో రాతపూర్వకంగా రాసి ఇచ్చాడని తెలిపారు. ఇప్పుడు మాదిగ, మాల నాకొడుకుల మీద అస్సలు పట్ట చేయించను అని వీడిసి సభ్యులను బెదిరిస్తున్నాడని, ఈ విషయాన్ని స్థానిక ఎస్సై దృష్టికి తీసుకువెళ్లగా ఎటువంటి విచారణ చేపట్టకుండా వీడీసీ సభ్యులను గ్రామస్తులను ఎస్సై బెదిరిస్తూ ప్రభాకర్‌కు వత్తాసు పలుకుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కావున అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న విషయమై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ముట్టడిలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 21 నుండి 23 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామ సభలు పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇప్పటికే శాఖల వారీగా ఏర్పాటు చేసిన టీంవారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మండలంలో మూడు టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి టీంలో తహసిల్దార్ ఆంజనేయులు, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు బి. చంద్రశేఖర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్యామ్ ఉంటారని తెలిపారు. రెండవ టీంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్, మూడవ టీంలో తహసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శివ జ్యోతి, మండల పంచాయతీ అధికారి సదాశివ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లావణ్య ఉంటారని పేర్కొన్నారు. మొదటి టీం పర్యవేక్షణలో ఈనెల 21న చౌట్ పల్లి, అమీర్ నగర్, 22న హాస కొత్తూర్, బషీరాబాద్ గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. రెండవ టీం పర్యవేక్షణలో ఈనెల 21న కమ్మర్ పల్లి, నాగపూర్, 22న ఉప్లూర్, రాజరాజేశ్వరి నగర్ గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయి. మూడవ టీం పర్యవేక్షణలో 21న కోన సముందర్, నర్సాపూర్, 22న ఇనాయత్ నగర్, దొమ్మరి చౌడు తండా, 23న కోనాపూర్, కొత్తచెరువు తండా గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్-గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించి, నివేదికలను అందజేయాలని ఆయన సూచించారు. గ్రామ సభల నిర్మాణ కోసం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.



రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నవీపేట్

సిపిఐ(ఎం)పార్టీ రాష్ట్ర 4 వ మహాసభ పోస్టర్లను సుందరయ్య కాలనీలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా రంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుండి 28 వరకు రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 25న పిఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాష్ కారత్, బృందా కారత్ మరియు బీవీ రాఘవులు హాజరుకానున్నారని తెలిపారు. మండలం నుండి పెద్ద ఎత్తున కర్షక, కార్మిక, రైతాంగం, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేవేందర్ సింగ్, షేక్ మహబూబ్, సావిత్రి, వసంత్, జనాభాయ్, తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్ సొసైటీలో అక్రమాలు జరగలేదు

- గ్రామ మహాజన సభలో లెక్కలు చూయించిన మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న మారగంగారెడ్డి

అంకాపూర్ సొసైటీలో అక్రమాలు జరగలేదని మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.30 లక్షలు అక్రమాలు జరిగినట్లు కొందరు చేసిన ఆరోపణలు అవాస్తవమని రుజువయ్యాయని తెలిపారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అధ్యక్షతన సోమవారం మహాజనసభ జరిగింది. గ్రామానికి చెందిన వినోద్ రెడ్డి అనే వ్యక్తి సొసైటీలో రూ. 30 లక్షల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నిరాహార దీక్ష చేపట్టారని, దీంతో మహాజన సభ నిర్వహించి గ్రామంలో పాత గోదాంను గతంలోని డిసిఓ సింహాచలం అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి రూ. 30 లక్షలకు విక్రయించినట్లు తెలిపారు. ఈ 30 లక్షల్లో 21 లక్షలు మార్క్‌ఫెడ్‌కు చెల్లించినట్లు వివరించారు. మిగతా 11 లక్షలు రుణం తీసుకొని సొసైటీ భవనం నిర్మించినందున చెల్లించామన్నారు. లక్ష రూపాయలు రెనివేషన్‌కు ఉపయోగించినట్లు లెక్కలు చెప్పారు. గ్రామ కార్యదర్శి శ్యామ్ చెప్పిన లెక్కలను మహాజన సభలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. రూ. 30 లక్షల లెక్కలు పక్కాగా ఉన్నాయని, ఎలాంటి అక్రమాలు జరగలేదని, కావాలని కొందరు దురుద్దేశంతో రాజకీయ ఒత్తిడితో ఆరోపణలు చేశారని గ్రామస్తులు చెప్పారన్నారు. అంకాపూర్ గ్రామ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి వినోద్ రెడ్డిని పావుగా ఉపయోగించుకొని ఆరోపణలు చేశారని చెప్పారని తెలిపారు. మానిటరింగ్, క్లస్టర్ అధికారి స్వప్న మాట్లాడుతూ.. అంకాపూర్ సొసైటీలో అక్రమాలు జరిగినట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై విచారణ జరపగా పాత గోదాం విక్రయించగా వచ్చిన రూ. 30 లక్షలు మార్క్‌ఫెడ్‌కు, భవన నిర్మాణానికి రుణం చెల్లించినట్లు లెక్కలు ఉన్నాయని తెలిపారు. ఓచర్లు, రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి డిసిఓకు నివేదిక అందజేస్తానన్నారు. కొందరు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, వాస్తవాలు లేవని అన్నారు. డిసిఒ అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి గోదామును విక్రయించామని ఎక్కడ అక్రమాలు జరగలేదని తెలిపారు. మహాజన సమావేశంలో ఆడిటర్ రవీందర్ సింగ్, మాజీ సర్పంచ్లు కిషోర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎంసి గంగారెడ్డి, సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ ఇమేజ్, వ్యక్తిగతంగా దెబ్బతీయడానికే ఆరోపణలు..

అంకాపూర్ సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని మహాజన సభలో చూయించిన లెక్కలతో స్పష్టం అయిందని మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. కొందరు వ్యక్తులు వ్యక్తిగతంగా అప్రతిష్ట పాలు చేయడానికి కుట్ర పన్ని అవకతవకలు జరిగాయని ఆరోపిస్తే ప్రజల సమక్షంలో వాస్తవాలు తెలిశాయన్నారు. సొసైటీలో అక్రమాలు జరిగాయని చెప్పగానే లెక్కలు చూపిస్తానని చెప్పిన కావాలని అంకాపూర్ ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గా, మరోవైపు జాతీయస్థాయి ఇఫ్కో డైరెక్టర్‌గా కొనసాగుతూ వివిధ పనులపై తరచూ ఢిల్లీకి వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర చైర్మన్‌గా అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నందున రెండు నెలలు సమావేశం ఆలస్యమైందన్నారు. ఈ విషయాన్ని అందరూ సభ్యులు, రైతులు అర్థం చేసుకున్న కొందరు కావాలని దురుద్దేశంతో రాజకీయంగా వాడుకోవాలని తన ఇమేజ్‌ను దెబ్బతీయడాన్ని గ్రామస్తులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. మరోమారు తప్పుడు ఆరోపణలు చేసి గ్రామ ఇమేజ్ ను దెబ్బతీయడానికి యత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కవితకు లిక్కర్ పై ఉన్న ఇంట్రెస్.. పసుపు రైతుల మీద ఎక్కడ?

- పసుపు రైతుల కోసం సుతిలి, దబ్బనం కూడా కవిత ఇయ్యలే
- ప్రొటోకాల్ గురించి కవిత మాట్లాడం హాస్యాస్పదం
- ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ మీద ఉన్న ఇంట్రెస్ట్ పసుపు రైతుల మీద లేదని నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పసుపు రైతుల కోసం అలుపెరుగని పోరాటం చేశానన్న కవిత మాట్లాడిన మాటలు వింటుంటే ప్రజలు, పాత్రికేయులే కాకుండా బీఆర్ఎస్ నాయకుల సైతం నవ్వుకుంటున్నారన్నారు. ఆమె తీహార్ జైలుకు సైతం పసుపు బోర్డు సాధన కొరకే వెళ్లినట్టు చెప్పుకుందన్నారు. మూడేళ్లకోసారి పసుపు ధర పెరుగుతుందని, అందులో ఎంపీ అర్వింద్ గొప్పతనం ఏమీ లేదని కవిత అన్నారని, మరి కవిత ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు పసుపు ధర ఎందుకు పెరగలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పసుపు రైతుల కోసం వేల్పూర్‌లో స్పైసెస్ పార్క్ కొరకు 42 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినపుడు, కనీసం ఒక వ్యవసాయాధార పరిశ్రమని కూడా ఎందుకు తేలేకపోయారనని ప్రశ్నించారు. కేవలం మీ కమీషన్లకు భయబడే పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. పసుపు రైతుల కొరకు కవిత కనీసం సుతిలి, దబ్బనం కూడా ఇవ్వలేదని, టి(బీ)ఆర్ఎస్ నాయకులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా? అని అంటూనే, ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా మీ తండ్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నారన్నారని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు ప్రవళిక, మెట్టు విజయ్, సుక్క మధు , సుధీర్, ఇందిరా, వనిత, బైకాన్ సుధా, సుమిత్ర, ఆకుల హేమలత, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

ఘన్‌పూర్‌లో పశువుల పాక దగ్ధం

- త్రుటిలో గేదెలకు తప్పిన ప్రాణ ప్రమాదం
- రూ.50వేల ఆస్తి నష్టం


దగ్ధమైన పశువుల పాక

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో పల్లె బోయి అనే వ్యక్తికి చెందిన గేదెల పాకకు సోమవారం ఉదయం 4 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో మంటలు చెలరేగాయి. ఇది గమనించిన ఇంటి యజమాని వెంటనే స్పందించి గేదెలను ప్రాణ ప్రమాదం నుంచి తప్పించారు. పాక పూర్తిగా కాలిపోయింది. మంటలతో గేదెలకు గాయాలు కావటంతో పశువుల అంబులెన్సుకు సమాచారం అందించారు. దీంతో పశు వైద్యులు గేదెలకు ప్రథమ చికిత్స నిర్వహించారు. సుమారు రూ.50వేలు ఆస్తినష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన గ్రంథాలయ చైర్మన్


భవనాన్ని పరిశీలిస్తున్న చైర్మెన్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి సోమవారం పరిశీలించారు. త్వరితగతిన గ్రంథాలయం నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ యువజన నాయకులు గైని శివకుమార్, గ్రంథాలయం సిబ్బంది సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 118 దరఖాస్తులు

- ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సూచన


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణిలో అర్జీలను సమర్పించడం జరిగిందని, ఆ దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు (118) సమర్పించారు. ఈ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 26న గణతంత్ర వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులను సకాలంలో ఏర్పాటు చేయాలని అన్నారు.

స్టేజి, అలంకరణ, ముఖ్య అతిథి సందేశం, మైకు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహారం, రాష్ట్ర స్థాయిలో సిఎం క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు సన్మానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయడం, తదితర కార్యక్రమాలు ఆయా అధికారులచే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు చేపట్టాలి


ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-పిట్లం

మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు చేపట్టాలని శాంతినగర్ కాలనీవాసులు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శాంతినగర్, పోస్టాఫీస్ వెనకాల గల కాలనీ వాసులకు గత మూడు సంవత్సరాల నుంచి మిషన్ భగీరథ వాటర్ తమకు రావడం లేదని, పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియజేసినప్పటికీ వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్నది ఎండాకాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఉండే అవకాశం ఏర్పడకముందే ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా తమ కాలనీలో మిషన్ భగీరథ వాటర్ అందేలా చూడాలని ఫిర్యాదులో పేర్కొనడంతో స్పందించిన తహసిల్దార్ వేణుగోపాల్ ఆ ఫిర్యాదును గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేసి, కాలనీలో మిషన్ భగీరథ వాటర్ నిమిత్తం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పిట్లం

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల నాయకుడు అద్నాన్ సహోదరి షబీనా బేగం వివాహ వేడుకలలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సోమవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యేకు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామ్‌రెడ్డి, జాంబిగే హన్మాండ్లు, మారెడ్డి కృష్ణారెడ్డి, మురళీధర్‌గౌడ్, శివ, దయానంద్, హిమ్రోజ్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ


చెక్కును అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పెద్దపో తంగల్ గ్రామానికి చెందిన గొల్లపల్లి గంగామణికి రూ.60 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరవడంతో ఆ చెక్కును పోతంగల్ మండల కోఆర్డినేషన్ ఇంచార్జ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె అబ్బు షేక్, బిసి సెల్ మండలాధ్యక్షులు జయరాజ్, స్థానిక నాయకులతో కలిసి గంగామణికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంగలి గంగాధర్, పొతంగల్ మాజీ సర్పంచ్ బాలరాజ్, రాంపూర్ గడ్డ మాజీ సర్పంచ్ భాగ్య నాయక్, నాయకులు నాగులూర్ రవి, విట్టల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజా పాలన గ్రామసభలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ప్రజాపాలన గ్రామసభలు 21 తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ సోమవారం తెలిపారు. 21న దగ్గి, వజ్జపల్లి తండా, అడ్లూర్ ఎల్లారెడ్డి, తిమ్మోజివాడి, జనగామ, అమర్లబండ, లక్ష్మీనాయక్ తండా, మల్లుపేట్, 22న వజ్జపల్లి, పూర్యా నాయక్ తండా, తిర్మన్‌పల్లి, లింగంపల్లి, ధర్మారావు పేట్, సదాశివనగర్, 23న ఉత్నూర్, పద్మాజివాడి, సజ్జానాయక్ తండా, యాచారం, మర్కల్, కల్వరాల్, 24న మోడెగాం, కుప్రియాల్, తుక్కోజివాడి గ్రామంలో గ్రామసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలకు ప్రత్యేక అధికారులుగా ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓ సురేందర్‌రెడ్డి, పిఆర్ఇ సురేష్, వ్యవసాయ అధికారి ప్రజాపతి, విద్యాశాఖ అధికారి యూసఫ్, తహసీల్దార్ ఎస్.గంగాసాగర్, ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీధర్‌రెడ్డి ఈ సభలకు ప్రత్యేక అధికారులుగా ఉంటారని తెలిపారు.

జీపీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఈనెల 22 నుంచి 24 వరకు మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు అయినా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపైన గ్రామ సభలను ఏర్పాటు చేసి నూతనంగా దరఖాస్తులను తీసుకోవాలని ఆయన గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తే వారికి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు, అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీ హైమద్, ఏపీఎం చిన్నయ్య, ఏపీవో రమణ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామ సభలు ప్రశాంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

గ్రామ సభలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ సురేష్ బాబు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ సురేష్ బాబు, తహసీల్దార్ తారబాయి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 21 నుంచి జరిగే గ్రామసభలో నాలుగు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుపాలని, వాటి గురించి వివరణ చేయాలని కార్యదర్శులకు సూచించారు. ప్రశాంతంగా సభలు కొనసాగేలా చూడాలన్నారు. గతంలో పథకాలకు దరఖాస్తు చేసుకోని వారిని ఈ సభలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

నవతెలంగాణ-లింగంపేట్

ఈనెల 21 నుంచి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల వారీగా 24 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి నరేష్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు గ్రామ సభలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. 41 గ్రామపంచాయతీలలో దశలవారీగా గ్రామసభలు కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా లబ్ధిదారుల వివరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ సభలలో లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. గ్రామసభల్లో కొత్తగా దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో నరేందర్, ఎంపీఓ మలహరి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 25, 26, 27, 28 తేదీలలో సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్ భవన్‌లో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 25, 26, 27, 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని కావున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రధానంగా ప్రజల సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేదని, కార్మికులకు కనీస వేతనాలను, ఉద్యోగ భద్రతను కల్పించడంలో విఫలం అయిందని అన్నారు. సంవత్సర కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. ప్రతి మహిళకు మహాలక్ష్మి పేరుతో ఇస్తానన్న లబ్ధి ఇంకా ఇవ్వలేదని తెలిపారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ నిరంతరం ప్రజలపై పన్ను భారం వేయడం తప్ప మరో పని పెట్టుకోలేదని విమర్శించారు. బిజెపి సర్కార్ మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించకపోవడంతో పాటు మతాల పేరుతో కొత్త సమస్యల్ని సృష్టిస్తుందని అన్నారు. దేశభక్తులమని చెప్పుకుంటూ ఈ దేశంలోని కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టివేస్తుందని అన్నారు. ఇప్పటికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి వసతులు కల్పించకుండా కోట్లమంది దేశ ప్రజలతో వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. ఇప్పటికీ ఈ దేశంలో ప్రజలు ఆకలి చావులతో అలమటిస్తూ ఉంటే బిజెపి సర్కార్ మాత్రం రామ భజన చేస్తుందని అన్నారు. ఇటువంటి అనేక సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు ఎస్.కుమార్ స్వామి, ఏశాల గంగాధర్, దాసి రవి, నాగరాజు, రాజు, హనుమాన్లు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సజ్జనపల్లిలో యువజన క్రీడోత్సవాలు


క్రీడల్లో పాల్గొన్న యువకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సజ్జనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర్కూర్ సాయన్న ఆధ్వర్యంలో యువజన క్రీడలను సోమవారం ప్రారంభించారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమన్వయంతో గ్రామ యువకులతో వాలీబాల్, కబడ్డీ ఆటలను గ్రామస్థాయిలో స్థానిక పాఠశాల యందు గ్రామ యువకులకు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకై యువజన క్రీడోత్సవాలను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. క్రీడలను పురస్కరించుకొని సజ్జనపల్లికి చెందిన రాందాస్ రాజేశ్వర్‌గౌడ్, వాలీబాల్ నెట్‌లను పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోచయ్య గ్రామ కార్యదర్శి దివ్య, పిఎసిసి డైరెక్టర్ సాయిలు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలతో పాటు గ్రామస్తులందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేశారు. స్థానిక పాఠశాల పిఈటి సంగమేశ్వర్‌తో పాటు శెట్టిపల్లి సంగారెడ్డి ఉన్నత పాఠశాల పిడి రాజేందర్, పోతాయిపల్లి ఉన్నత పాఠశాల పిఈటి సంతోష్ రెడ్డి, శెట్టిపల్లి ఉన్నత పాఠశాల పిఈటి సంతోష్ కుమార్‌ల సమన్వయంతో ఈ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వాలీబాల్ మొదటి బహుమతి శ్రీదీప్ జట్టు గెలుచుకోగా, రెండవ బహుమతి పోచయ్య జట్టు గెలుచుకుంది. కబడ్డీ మొదటి బహుమతి రాకేష్ జట్టు గెలుచుకోగా, రెండవ బహుమతి పోచయ్య జట్టు గెల్చుకుంది. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిర్కూరి సాయన్న ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు వివరించారు. క్రీడలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

'స్థానిక ఎన్నికల్లో విజయం మాదే'

- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ

నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో తాము బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ అన్నారు. సోమవారం సంగోజివాడి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి తోడ్పడేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పలువురు అనారోగ్యాల కారణంగా ఆసుపత్రిలో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండడంతో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందజేసిన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లింగం, యూత్ అధ్యక్షులు ప్రశాంత్, సీనియర్ నాయకులు బాలాగౌడ్, ఆసిఫ్, రఫీ, రాజు, భూమయ్య, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) రాకాసిపేట్ ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీఈఓ అశోక్ కుమార్, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ఆయనను ఘనంగా సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా జేసీ హైస్కూల్ ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగుల నిర్ధారణ శిబిరానికి హాజరుకావాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లో గల దివ్యాంగులు నిర్ధారణ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న ఎల్లారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరానికి ఆధార్‌కార్డు, సదరం, వైకల్యం కనిపించే ఫోటోలు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న రసీదులతో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ సంజయ్‌రావు ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు ఏమీ రాలేదని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, ఏపీవో రజని, ఆయా శాఖల అధికారులున్నారు.

భారత రాజ్యాంగ రక్షణ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి అంబేద్కర్ విగ్రహం ఎదుట భారత రాజ్యాంగ రక్షణ పోస్టర్లను స్థానిక నాయకులు ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు అందించిన సేవలు అమోఘమని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రాంతికుమార్, పార్వతి రాజేశ్వర్, గంగాధర్, పోశెట్టి, జంగం గంగయ్య, నరేష్, యోహాన్, నాగయ్య, ముత్యం నరేష్, గైని శ్రీనివాస్, జై సంతోష్, బ్యాగరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

శెట్పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ తెలిపారు. గ్రామంలోని సిసి రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో కాంగ్రెస్ మండల నాయకులు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు సానుకూలంగా స్పందించి ఎనర్జీస్ కింద రూ.5లక్షల నిధులు మంజూరు చేశారు. మంజూరు చేసిన నిధులతో టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. నిధులు మంజూరు చేసినందుకుగాను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, రఫీయొద్దీన్, డైరెక్టర్ గోపాల్, పూల్‌సింగ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, యూత్ మండలాధ్యక్షుడు రాజు, లింగంపేట్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు భాస్కర్‌గౌడ్, అట్టెం శ్రీనివాస్, ఎదుల్, మండల నాయకులు రాజేశ్వర్‌గౌడ్, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గ్రామ బీజేపీ నాయకులు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ విఠల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు సుమారు మూడు వందలకుపైగా ఉండగా కేవలం 68 మందివి మాత్రమే రేషన్ కార్డు జాబితాలో పేర్లు వచ్చినట్లు తెలిపారు. అర్హులందరికి రేషన్ కార్డులు ఇప్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, శ్రీనివాస్, లింగం, ఉప్పరి శివ, నీరడి బాబురావు, నమిళ్ల సాయి, ఆరె పవన్, సిర్ప ప్రశాంత్, మల్లెపూల సాయి, గాండ్ల రాజేశ్వర్ తదితరులున్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత


సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన బొల్లు నరసింహరెడ్డి తన సెల్ ఫోన్ గత పది రోజుల క్రితం పోగొట్టుకున్నారు. బొల్లు నరసింహారెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్ పోయినట్టు ఫిర్యాదు చేశారు. ఎస్సై మల్లారెడ్డి తన సిబ్బంది సహాయంతో ఫోన్ ట్రాప్ చేసి పట్టుకొని బొల్లు నరసింహారెడ్డికి అందజేశారు. బొల్లు నరసింహారెడ్డి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు సోమవారం హాజరుపరచగా ఒకరోజు జైలు శిక్ష విధించినట్టు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. అలాగే బోధన్ బైపాస్ రోడ్డు పక్కన బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఐదుగురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కమ్యూనిటీ సర్వీస్ చేయిస్తూ శిక్ష విధించినట్లు తెలిపారు.

బీసీ సమస్యలపై వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కలిసి బీసీ సమస్యలపై విన్నవించినట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత అన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను జిల్లా బీసీ ఆఫీసర్ స్రవంతి చేతుల మీదుగా ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, జిల్లా కార్యదర్శి సూర్య మల్లేష్, కామారెడ్డి మండల ఇంచార్జ్ కొత్తూరు జగదీశ్వర్, కామారెడ్డి టౌన్ ఉపాధ్యక్షులు కళా మహేందర్, ఎస్ఎస్ నగర్ ఇంచార్జ్ మామిడి రాజేష్, జిల్లా ఈసీ మెంబర్ పెంటన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- మాదిగ ఐక్యవేదిక

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై ఎఫ్ఐఆర్ బుక్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భీంగల్ మండలంలో మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏఎస్ఐ సత్తార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం నాయకులు గడల ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 16న సామాజిక న్యాయమైన వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న మాదిగ ప్రజలను, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతానని బహిరంగ ప్రకటన చేస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకమైన పదాలను వాడుతూ సమాజంలో ఉన్నటువంటి మాదిగ ప్రజలను దేశం నుంచి బహిష్కరించాలని పెద్ద పెద్ద పదాలు వాడుతూ మా మనోభావాలు దెబ్బతీశారని తెలిపారు. తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ భీంగల్ మండల మాదిగ ఐక్యవేదిక కమిటీ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండలంలోని 22 గ్రామాల నాయకులు, మాదిగ ఐక్యవేదిక మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు